నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# కర్నూలు | నంద్యాల

బుధవారం | 25 సెప్టెంబరు 2024 | పేజీలు 8


### శ్రీమఠం నెల రోజుల

# హుండీ ఆదాయం రూ.2,94,57,810

- బంగారం 70,500 మిల్లీ గ్రాములు,వెండి 1240 గ్రాములు



శ్రీమఠంలో హుండీ లెక్కింపులో పాల్గొన్న పురుషులు

**మంత్రాలయంమేజరున్యూస్‌:** మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు సెప్టెంబరు నెలలో 28 రోజులలో భక్తులు శ్రీమ ఠం హుండీకి సమర్పించిన వాటిలో కరెన్సీ రూపంగా వచ్చిన ఆదాయం 2,87,91,150, నాణెములు రు.6,66,660 మొత్తం

మిగతా 2లో

### మైనార్టీల సంక్షేమం కోసం

# ప్రణాళికలు

- న్యాయశాఖలో పటిష్టతకు కార్యాచరణ
- రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్



రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని మైనారిటీ సంక్షేమం కోసం బృహత్ ప్రణాళిక అమలు దిశగా చర్యలు చేపట్టాలని, న్యాయశాఖలో మరింత పటిష్టతకు కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరాల జల్లులు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సైకో జగన్ ప్రభుత్వ పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారనిధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వంగా ప్రజలంతా మెచ్చుకొనే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అమలు

మిగతా 2లో

### ఏపీసీడ్స్ డెవెలెప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా

# ధర్మవరం సుబ్బారెడ్డి

- మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు..
- సుబ్బారెడ్డికి సముచిత స్థానం..
- హర్షం వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు..
- డోన్‌లో అంబరాన్నంటిన సంబరాలు..



ఏపీసీడ్స్ డెవెలెప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన ధర్మవరం సుబ్బారెడ్డి

**డోన్ రూరల్ ,మేజర్ న్యూస్ :** కూటమి శ్రేణులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న నామినేటెడ్ పదవులు ఎట్టకేలకు మంగళవారం విడుదలయ్యాయి.పార్టీ కోసం కష్టపడి సీట్లు త్యాగం చేసిన వారికి ఖచ్చితంగా న్యాయం చేస్తానని చెప్పిన సీఎం చంద్రబాబు నామినేటెడ్ పదవుల కేటాయింపులో వారికే పెద్దపీట వేశారు. డోన్ టీడీపీ నేత ,టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డిని ఏపీ సీడ్ డేవేలెప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కూటమి ప్రభుత్వంనియమించింది.టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా మూడు సంవత్సరాల పాటు సుబ్బారెడ్డి డోన్ టీడీపీ ఇంచార్జ్‌గా కొనసాగారు.నియోజక వర్గంలో టీడీపీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన సుబ్బారెడ్డి స్వల్ప కాలం లోనే టీడీపీఅధినేత చంద్రబాబు మన్ననలు పొందాడు. కొన్ని రాజకీయ సమీకరణల కారణంగా డోన్ టీడీపీ టికెట్ కోట్లకు కేటాయించడం జరిగింది. అధినేత నిర్ణయానికి కట్టుబడి సుబ్బారెడ్డి కోట్ల గెలుపుకోసం కృషి చేశారు. సుబ్బారెడ్డికి ఖచ్చితంగా న్యాయం చేస్తానని హామీఇచ్చిన చంద్రబాబు తొలి విడతలొనే రాష్ట్ర స్థాయి పదవి కేటాయించారు.ఈ సందర్భంగా మంగళవారం డోన్‌లో ఆయన అభిమానులు, తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్ని అంటాయి.పట్టణ టీడీపీ అధ్యక్షుడు సీఎంశ్రీనివాసులు,టీడీపీ నాయకులు చిన్న నాగిరెడ్డి,టీడీపీ యువనాయకులు ధర్మారం గౌతమ్ రెడ్డి,భరత్ రెడ్డిల ఆధ్వర్యంలో సుబ్బారెడ్డి ఇంటి వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి పాతబస్టాండ్ లో పెద్ద ఎత్తున బాణా సంచా పేలుస్తూ ,మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.అనంతరం ఐటీఐ ఎదురుగా గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు,నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ప్రజవైద్యశాల మల్లికార్జున,

మిగతా 2లో

### పిఆర్ పరిధిలో

# 209 మంది బదిలీ

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 42 మంది ఎంపీడీఓలకు స్థాన చలనం

**కర్నూలు ఎడ్యుకేషన్ ,మేజర్ న్యూస్ :** ఉమ్మడి కర్నూలు జిల్లా పంచాయతీరాజ్ పరిధిలో 209 మంది బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ వై. పాపి రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ నియామక నిబందనల మేరకు బదిలీల ప్రక్రియ పూర్తి అయినట్లు జడ్పీ సీఈఓ జి. నాసర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 42 మంది యంపిడిఓలు, 22 మంది పరిపాలనా అధికారులు, 33 మంది సీనియర్ సహాయకులు,45 జూనియర్ సహాయకులు, 12 మంది టైపిస్టులు, 27 మంది రికార్డు సహాయకులు, 11 మంది ల్యాబ్ సహాయకులు,12లైబ్రరీ సహాయకులు, కార్యాలయపు సహాయకులు ఐదుగురు మొత్తంగా 209 మంది బదిలీ అయినట్లు తెలిపారు. యంపిడిఓల్లో 33 మంది ఉమ్మడి కర్నూలు జిల్లాకు

మిగతా 2లో

### జగన్ పాలనలో టీటీడీ ఆస్తుల దోపిడీ పై

# సిబిఐ విచారణ చేయాలి

- టీటీడీ లడ్డు కల్తీ పై విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలి
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జగన్ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన ఆస్తుల దోపిడి, అపవిత్రపై సిబిఐ విచారణ చేయాలని టీటీడీ లడ్డు కల్తీపై న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల ఎంపి డా. బైరెడ్డి శబరి కార్యాలయంలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవాలయాలు, ఆస్తులకు కేంద్ర,

మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

# మేము ఏం పాపం చేశామో..!

- త్రాగునీటి కోసం అల్లాడుతున్న గంగులపాడు గ్రామస్తులు
- రెండు నెలలు నుండి సరఫరా కాని త్రాగునీరు.. మినరల్ వాటర్ కోనుగోలు
- బిందె నీరు ఖరీదు రూ.10ల నుండి రూ.20లు
- పట్టించుకోని సర్పంచ్ ,గ్రామపంచాయతీ కార్యదర్శి..



2లో

గ్రామస్తులు మినరల్ వాటర్ సప్లై ఆటో వద్ద త్రాగునీరు తీసుకెళ్ళుతున్న దృశ్యం

# పిఆర్ పరిధిలో 209 మంది బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

చెందిన వారు కాగా 9 మంది ఇతర జిల్లాల నుండి ఉమ్మడి కర్నూలు జిల్లాకు బదిలీ పై వచ్చినట్లు పేర్కొన్నారు. మొత్తముగా 42 మంది యంపిడిఓలకు నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు.

# మేము ఏం పాపం చేశామో..!

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రజల యొక్క దాహార్తిని తీర్చేందుకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు వెచ్చించి మంచి నీటి పథకాలు ఏర్పాటు చేస్తే అధికారులు పర్యవేక్షణ లోపంతో అవి కాస్తా మూలన పడుతున్నాయి. పెద్దకడుబూరు మండల పరిధిలోని గంగులపాడు గ్రామానికి చెందిన ప్రజలు తామేమి పాపం చేశామో కాని తమ గ్రామానికి రెండు నెలలుగా త్రాగునీరు సరఫరా కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలుగా గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా గంగులపాడు గ్రామాన్ని నంద్యాల వాటర్ సప్లయ్ స్కీం కింద చేర్చడం జరిగింది. అయితే పెద్దకడుబూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ద్వారా తమ గ్రామానికి తాగునీరు సరఫరా కావాల్సి ఉంది. అయితే అధికారులు నిర్లక్ష్యం ఎమో కాని మా గ్రామానికి మాత్రం రెండు నెలల నుండి తాగునీరు సరఫరా కావడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఎమ్మిగనూరు పట్టణం నుంచి గంగులపాడు గ్రామానికి ప్రతి రోజు మినరల్ వాటర్ ట్యాంకర్ వస్తున్నందున ఆ యజమానితో రోజు వారిగా ఒకబిందె నీరు రూ10.నుండిరూ.20లు చెల్లించి తమ గొంతులను తడపకోవాల్సి వస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో 5వేలుకు పైగా జనాభా ఉందని తెలిపారు. త్రాగునీటి విషయంలో అధికారులకు సర్పంచ్. పంచాయతీ కార్యదర్శిలకు పలు మార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గంగులపాడు గ్రామానికి త్రాగునీరు సరఫరా చేసి తమ యొక్క దాహార్తిని తీర్చాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## ఆదిఆంధ్ర పాఠశాల హెచ్ఎంపై పోక్సో కేసు నమోదు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమ్మైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక(ఆదిఆంధ్ర) పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న కె.సుప్రసాద్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అసభ్యకర వీడియోలను చూపిస్తున్నాడని, మండల విధ్యాశాఖ అధికారణి ఎస్.సువర్ణసునియమ్ మంగళవారం పెద్దకడుబూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా హెచ్ ఎం పై ఫోక్సో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దకడుబూరు ఎస్ఐ నిరంజన్ రెడ్డి విలేకరులకు తెలిపారు.

## శ్రీమఠం నెలరోజుల హుండీ ఆదాయం రూ. 2,94,57,810

(మొదటి పేజీ తరువాయి)

కలిపి రు 2,94,57,810 కాగా బంగారం 70.500 మిల్లీగ్రాములు, వెండి 1240 గ్రాములు శ్రీమఠానికి సమకూరినట్లు శ్రీమఠం మేనేజరు వెంకటేష్‌జోషి పేర్కొన్నారు.

## వైఎస్ కుటుంబానికి వెంకన్నపై కసి.. కోనేరు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వైఎస్ కుటుంబానికి తిరుమల వెంకన్నపై కసి తీరకుందని నాడు తండి ఏడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి ఏడు కొండలు ఎందుకు రెండు కొండలు చాలన్నారు. అంతటి ఆగక పోగా తనయుడు కల్తీ నెయ్యితో ఎంతో పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కలుషితం చేశారు అవటూ తెదేపా మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ విమర్శించారు. మంగళవారం ఓ ప్రకటనలో హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఆ కుటుంబం రాష్ట్రంలో పాలన అందించిందని ఆరోపించారు.రానున్న రోజుల్లో హొందువుల ఓట్లు వైఎస్ కుటుంబం పోగొట్టుకుందన్నారు. ఇలా హిందువుల ద్రోహికి ఇంకా మోడి అండదండలు ఉనండటం దారుణంగా ఉందన్నారు.

## చిరుత పిల్లల కలకలం.. అవి అడవి పిల్లి పాదముద్రలు..



డిఆర్ఓ విజయలక్ష్మి

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేముల మండల కేంద్రంలోని మద్దిలేరునది తీరంలోని పంట పొలాల్లో చిరుత కూనలు సంచరిస్తున్నాయని స్థానిక రైతులు తెలిపిన సమాచారం మేరకు మండలంలో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సోమవారం రాత్రి స్థానికులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రైతు పొలాల్లో కొన్ని పాదముద్రలు కనిపించడం వాటిని ల్యాబ్‌కి పంపించగా అవి అడవి పిల్లి పాదముద్రలుగా నిర్ధారించినట్టు అయిన మళ్లీ మంగళవారం ఉదయం పరిసరాల్లో గాలించారు. ఎటువంటి ఆనవాలు లభించక అటవీశాఖ అధికారులు వెనుతిరిగారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి పాణ్యం రేంజ్ విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులు ఎటువంటి భయాందోళన చెందువద్దని పరిసర ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం లేదని, కూనలు ఒక్కటిగా తిరుగుతాయని పరిసర ప్రాంతాల్లో పాదముద్రలు వేరువేరుగా కనపడ్డాయని ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే మన సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అబ్దుల్ కలాం. లక్ష్మీదేవి. జమాల్ వలి. పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైర్వ విహారం.. ముగ్గురికి గాయాలు

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేముల మండలం చిందుకూరు గ్రామంలో మంగళవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసి ముగ్గురికి గాయాలపాలు చేసింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిందుకూరు గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ గ్రామానికి చెందిన బోనాల వెంకటశివుడు, బోనాల తిరుమలేష్, పల్లపు చింటూ లను కరిచింది. వెంటనే గడివేముల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి యాంటీ రాబిస్ వ్యాక్సిన్ ఇంజక్షన్ వేయించుకున్నారు. గ్రామాల్లో కుక్కల బెడద విజృంభిస్తోందని, వాటి బారి నుంచి రక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మైనారిటీల సంక్షేమం కోసం ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

చేసిన మైనారిటీ సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి మైనారిటీ అభివృద్ధిని అడ్డుకుందన్నారు. ఈనెల 23వ తేదీన మైనారిటీ సంక్షేమం, శాఖలపై సీఎం సుదీర్ఘంగా సమీక్ష చేసి చేపట్టాల్సిన కార్యక్రమాలను అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారన్నారు. రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీల సంక్షేమానికి విప్లవాత్మక దిశగా అభివృద్ధి కార్యాచరణకు సిద్ధం కావాలని సీఎం నిర్ణయించడం పట్ల ముస్లిం సమాజం తరపున కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు ప్రధానమంత్రి జన్‌వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ. 447కోట్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరై కొంతమేర నిర్మాణాలు జరిగిన షాదిఖానాలు, ఇతర నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. కడపలో తెలుగుదేశం ప్రభుత్వం రూ.24కోట్లు మంజూరు చేసి అందులో రూ.15కోట్లు ఖర్చు చేసిందని, గుంటూరు క్రిష్టియన్ భవన్‌కు నాడు తెలుగుదేశం ప్రభుత్వం రూ.16కోట్లు మంజూరు చేయగా 50శాతం పనులు పూర్తయ్యాయన్నారు. దూదేకుల నూర్‌బాషా కార్పొరేషన్ ఏర్పాటు, ఇమామ్‌లకు, మౌజన్‌లకు రూ.10వేలు, రూ.5వేలు ఇస్తామన్న హామీని త్వరలో అమలు చేసేందుకు కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మసీదుల నిర్వహణకు రూ.5వేలు ఆర్థిక సాయం, విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి హజ్ యాత్రకు వెళ్లే హజ్ యాత్రికులకు రూ.లక్ష సాయం, రూ.105కోట్లతో నంద్యాల, గుంటూరు, అనంతపురం జిల్లా కేంద్రాలలో మైనారిటీ యువత ఎంపవర్‌మెంట్ కోసం మూడు సెంటర్స్ ఫర్ ఎక్సలెన్సీ నైపుణ్య అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటుతో మైనారిటీ సంక్షేమం విప్లవంలా ముందుకు సాగుతుందన్నారు కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు, అమరావతిలో 100 ఎకరాలలో అంతర్జాతీయ ప్రమాణాలతో న్యాయకళాశాల, జూనియర్ న్యాయవాదులకు రూ.10వేలు గౌరవ వేతనం, నిందితులకు శిక్షపడేలా ప్రాసిక్యూషన్ పటిష్టత, జూనియర్ న్యాయవాదులకు శిక్షణ కేంద్రం కోసం అకాడమీ ఏర్పాటు అంశంపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారన్నారు.

## జగన్ పాలనలో టీటీడీ ఆస్తుల దోపిడిపై సిబిఐ విచారణ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జగన్ పాలనలో టీటీడీలో అక్రమాలు జరగలేదని, జగన్‌ను నమ్మితే పులివెందులలో రాజీనామ చేసి మళ్లీ ఎన్నికల్లో గెలవాలన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశిస్తే శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటంతో పులివెందులలో జగన్‌పై పోటీకి సిద్ధమని సవాల్ విసిరారు. జగన్ పాలనలో టీటీడీని నిర్వీర్యం చేశారని ఆయన అన్నారు. నాస్తికులు, అన్యమతస్తుల పెత్తనంతో టీటీడీ విలవిలలాడిందని ఆ వెంకటేశ్వరస్వామికే జగన్‌పాలనకు విముక్తి కలిగించి సీఎం చంద్రబాబు నాయకత్వంలో బీజేపీ, జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటైందన్నారు. ర్యాడికల్ నాస్తికుడు, మతం మార్చుకున్న భూమాన కరుణాకర్‌రెడ్డిని చైర్మెన్‌గా చేసి టీటీడీ ఈవోకు అర్హతలేని తన అనుకూల అధికారికి ఈవో బాధ్యత అప్పగించి జగన్ టీటీడీలో యద్దేచ్చగా భక్తుల కానుకలు దోపిడి చేశారన్నారు. తిరుమలలో భూమాన కరుణాకర్‌రెడ్డి ప్రమాణం చేయడం దయ్యాలు వేదాలు వల్లించిందని బైరెడ్డి ఎద్దేవా చేశారు. జగన్‌తోపాటు వైవి సుబ్బారెడ్డి, భూమాన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డిలు ముఠాగా ఏర్పడి ప్రత్యక్షంగా పరోక్షంగా టీటీడీ నిధులు దోపిడి చేస్తూ ఆలయ పవిత్రను దెబ్బతీశారని బైరెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. కాకరవాడ చిన్న వెంకటస్వామి, టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్‌రెడ్డి, పాండురంగయ్య, మద్దూరు సర్పంచ్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వీరేంద్ర సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీసీడ్స్ డెవెలెప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా ధర్మవరం సుబ్బారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)





పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్,ధర్మవరం హరి రెడ్డి, తెలుగు యువత పట్టణప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్,తెలుగు యువత మండల అధ్యక్షుడు చనుగొండ్ల కాశీ, పెద్ద కాంత్, వీరాంజీ,నీలం ప్రభాకర్,ఎస్ వి.సుబ్బారెడ్డి,శేఖర్ గౌడ్,మెట్ట మద్దయ్య,చరణ్,పార్థు, బీఎడ్ భాష,తేజ,మైసూరా రెడ్డి,మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ




**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** క్రిష్ణగిరి పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల్లో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీట్స్, సస్పెక్ట్ షీట్స్ ,హిస్టరీ షిట్స్‌లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే ఫ్యాక్షన్ గ్రామాల గురించి ఆరా తీశారు.పోలీస్ సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. నేరస్తుల పై అప్రమత్తంగా ఉంటూ..వారి పై గట్టి నిఘాను ఏర్పాటు చేయాలన్నారు. సైబర్ నేరాలకు ప్రజలు గురి కాకుండా ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్గించాలని ఎస్పీ పేర్కొన్నారు. గ్రామాల ప్రజలతో సమన్వయంతో మంచి సంబంధాలు కల్గి ఉండాలని ఆయన సూచించారు.అనంతరం వెల్దుర్తి మండలంలోని చెరుకులపాడు గ్రామంలోని



పోలీస్ పికెట్‌ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సిఐ మధుసూధన్‌రావు, క్రిష్ణగిరి ఎస్సై కె.మల్లికార్జున ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినికి ఎంపీ సన్మానం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండలం పిల్లిగుండ్ల గ్రామంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన కురువ విజయలక్ష్మిని ఎమ్మిగనూరులో మంగళవారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అదీ కురువ కుటుంబంలో ఎంబిబిఎస్ సీటు సాధించడం అందరికి గర్వకారణమన్నారు. ఇక నుండి విజయలక్ష్మి చదువు విషయంలో తన వంతుగా అండగా ఉంటానని, ఏ అవసరం వచ్చిన తనని సంప్రదించాలని కుటుంబసభ్యులకు ఎంపీ ఫోన్ నెంబర్ ఇచ్చారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులు లలిత, జనార్ధన, మేనమామ బోడబండ నరసింహులును అభినందించారు. కార్యక్రమంలో మద్దిలేటి, ఆపిల్ ల్యాబ్ అధినేత భీరప్ప పాల్గొన్నారు.



# యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

- ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోండి
- పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, నాయకులు


పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎడిఎ ఆంజనేయ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం సాగు చేస్తున్న మొక్కజొన్న, మినుము, మిరప పంటలలో యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఎడిఎ ఆంజనేయ, ఆర్ఎఆర్ఎస్ సైంటిస్ట్ అశోక్ కుమార్, టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు వేణుగోపాల్, శివప్రసాద్ రెడ్డి, వంగాల శివరామిరెడ్డిలు అన్నారు. మంగళవారం ప్రభుత్వం చేపట్టిన పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ సంస్థలు, రైతులతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగులో పాటించే యాజమాన్య పద్ధతులపై వివరించామన్నారు. ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న, మినుము, మిరప పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు సబ్సిడి ద్వారా అందించే డ్రిప్స్,స్పింక్లర్లు, పైపులను అందించడం జరుగుతుందని, అవసరమైన రైతులు సంబంధిత శాఖ అధికారులను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆదుకొని రైతును రాజు చేయాలనే లక్ష్యంతోనే పొలం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాల శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ హుస్సేనాపురం గ్రామ సర్పంచ్ చంద్ర గోవర్ధన్ అమ్మ అన్నారు. మండల పరిధిలోని హుసేనాపురం ఉయ్యాలవాడ గ్రామాలలో కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. హుస్సేనాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పత్తిలో గులాబి రంగు పురుగు నివారణకు కందిలో మార్కా మచ్చల పురుగు నివారణకు పొగాకుల వైరస్ తెగులు లద్దె పురుగు తెల్ల దోమ నివారణకు ఎలా నివారించుకోవాలని తెలియజేశారు అనంతరం కంది మొక్కజొన్న పొగాకు పంటలను పరిశీలించారు. ఉయ్యాలవాడ గ్రామంలో పశుసంవర్ధక శాఖ డాక్టర్ మదన్ గోపాల్ వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కే చిన్నమ్మ ఏఈవోలు భాస్కర్ మధు వివిధ గ్రామాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు నూనె గింజల పంటల వైపు
## మొగ్గు చూపాలి




**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రైతులు నూనె గింజల పంటల వైపు మొగ్గు చూపాలని హైదరాబాద్ నూనె గింజల పరిశోధకులు శ్రీ గణేష్ సీనియర్ టెక్నికల్ సహాయకులు శ్రీనివాస్అన్నారు. మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో ఆహార మరియు పోషకాహార భద్రతా పథకం కింద ఆముదం పంటలో రైతులకు శిక్షణా కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాదు నూనె గింజల పరిశోధన వారు హాజరై మాట్లాడుతూ రైతులు నూనే గింజల పంటల వైపు మగ్గుచూపాలని ఆముదం లో వచ్చు చీడపీడల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం టెక్నికల్ ఏవో అల్లిపీర ఏ ఈ ఓ లు రైతు సేవ కేంద్రాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు

### రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి ఆధ్వర్యంలో
## ఇది మంచి ప్రభుత్వం

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని 13,14 వార్డులలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వార్డులలో ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురించి ప్రజలకు వివరిస్తూ సూపర్ సిక్స్ పథకాలు విడతల వారిగా అమలు చేస్తామని అన్నారు.అనంతరం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి రూబెన్, కౌన్సిలర్ రాం గోపాల్,జనసేన పార్టీ నాయకులు పోల మధు,టిడిపి నాయకులు ఫయాజ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ముచ్చట్లకు వెళ్లే రహదారిలో మంగళవారం ట్రాక్టర్ బైక్ ను డీ కొనడంతో కుంచెపు శ్రీనివాసులు (23) అనే యువకుడు అక్కడికిఅక్కడే మృతి చెందాడు. వివరాల మేరకు పట్టణంలోని శ్రీనగర్ కాలానికి చెందిన కుంచెపు రాజు కుమారుడు కుంచెపు శ్రీనివాసులు ,గణేష్ అనే ఇరువురు ముచ్చట్లకు వెళ్లి తిరిగి వస్తుండగా ట్రాక్టర్ ఢీ కొనడంతో కుంచె శ్రీనివాసులు మృతి చెందగా ,గణేష్ కు తీవ్ర గాయాలు కాగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అనుమానాస్పదంగా ఆత్మహత్య చేసుకున్న యువతి



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెరుకులపాడు మజర గ్రామమైన కొసనాపల్లి గ్రామంలో ఈడిగ మహేశ్వరి 24 రాత్రి ఇంట్లో అనుమానస్పదంగా ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి ఈడిగ మహేశ్వరిని వెల్దుర్తి ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకురావడంతో అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే కొసనపల్లి గ్రామానికి ఈడిగ మధు గౌడ్ కి గత మూడు సంవత్సరాల క్రితం ఈడిగ మహేశ్వరి తో వివాహం అయ్యింది. మూడు సంవత్సరాలైనా సంతానం కలుగలేదని ఈడిగే మహేశ్వరిని ఆటుపోట్లతో అత్త, మామ, భర్త వేధింపులకు గురి చేశారు. మంగళవారం రాత్రి ఇంట్లో అనుమానస్పదంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. మృతురాలి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు కడప జిల్లా నుండి బయలుదేరి వెల్దుర్తి ప్రభుత్వ హాస్పిటల్ కు చేరుకొని ఇరువర్గాల మధ్యన కొద్దిసేపు బీభత్స వాతావరణం నెలకొంది. మృతురాలిని పోస్టుమార్టం అనంతరం కొసనపల్లె గ్రామంలో దహన సంస్కారాలు నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### అప్పుల బాధ తాళలేక
## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఇల్లు కట్టుకోవడానికి ఎనిమిది లక్షలు అప్పుచేసి ఆ చేసిన అప్పును కట్ట లేక ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో చోటు చేసుకుంది. గోనెగండ్ల పోలీసులు అందించిన సమాచారం మేరకు నందవరం మండలం కనకవీడు పేట గ్రామానికి చెందిన బోయ సీతారాముడు (32) గత ఆరేళ్ల క్రితం పెద్దమరివీడు గ్రామానికి చెందిన బోయ మునింద్రమ్మ తో పెళ్లి జరిగింది. వీరి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇరువురు కూలీ పని చేసి జీవనం సాగించేవారు. అయితే వీరి స్వంత ఇల్లు కట్టుకోవాలనే కోరిక ఉండటంతో ఎనిమిలక్షలు అప్పుచేసి కనవీడు పేటలో ఇల్లు కట్టుకున్నారు. కాగా చేసిన అప్పును ఎలా తీర్చోలో అర్థం కాలేదు. దీంతో ప్రతి రోజు తన భార్యతో బాధపడేవాడు. అయితే సీతారాముడు గోనెగండ్ల దేశిమి సందర్భంగా తన భార్య మునింద్రమ్మ స్వంతగ్రామమైన పెద్దమరివీడుకు నిన్నవచ్చాడు. అదే రోజు రాత్రి సీతరాముడు తన తండ్రి అయిన లచ్చప్పకు ఫోన్ చేసి తాను చేసిన అప్పులు ఏలా తీర్చాలో అంతుచిక్కడం లేదు నేను ఎదో విధంగా ఆత్మహత్య చేసుకుంటానని తండ్రికి చెప్పాడు. అనంతరం తం డ్రికి అనుమానం వచ్చి కొడుకు సీతారాముడికి పోన్ చేస్తే తగలకు పోవడంతో కోడలు మునింద్రమ్మకు పోన్ చేసి విషయం చెప్పాడు. మునింద్రమ్మ కూడా సాయంత్రం ఇంటి నుంచి బయకు పోయాడు పోన్ పనిచేయడలేదని చెప్పడంతో అనుమానం వచ్చి మంగళవారం ఉదయం గ్రామ చుట్టు పరిసరాలలో వెతకగా పార్లపల్లి రస్తాలో ఇషాక్ పొలం దగ్గర తుమ్మ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతిడి తండ్రి లచ్చప్ప ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

### రాయలసీమ సాగునీటి రంగాన్ని
# సత్వరమే గాడిలో పెట్టాలి : బొజ్జా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ సాగునీటి రంగం శిథిలావస్థకు చేరిందని ఈ పరిస్థితిని అత్యంత ప్రాధాన్యతతో చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నంద్యాల సమితి కార్యాలయంలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్ నిండుకుండలా ఉన్నా రాయలసీమ ప్రాజెక్టులకు నీరందడం లేదనే విషయాన్ని పౌర సమాజానికి తెలియజేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతను గుర్తు చేస్తూ సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 12న సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు ఈనేపథ్యంలో రాయలసీమ ప్రాజెక్టులను స్థితిగతులు స్వయంగా తెలుసుకొనే నేపథ్యంలో ముందుగా హంద్రీనీవా ప్రాజెక్టు స్థితిగతులు తెలుసుకోవడానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రాయలసీమ జిల్లాల పర్యటనకు విచ్చేయడం సంతోషకరం అన్నారు. 2014-19లో టీడీపీ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాగునీటి బడ్జెట్‌లో రాయలసీమకు సాగునీటి రంగానికి 17శాతం నిధులు ఖర్చు చేసిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు హంద్రీనీవా ప్రాజెక్టు విచ్చేసిన సందర్భంగా ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వం కేవలం 6శాతం నిధులను మాత్రమే రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేశారని ప్రకటించారన్నారు. వైసీపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం కంటే టీడీపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిధులు అధికంగా కేటాయించినప్పటికీ రాయలసీమ సాగునీటి రంగంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదు అందుకు నాలుగు దశాబ్దాలుగా ప్రారంభమైన హంద్రీనీవా ప్రాజెక్టులో భాగమైన పందికోన రిజర్వాయర్ దుస్థితిని సవివరంగా వివరించారు. పందికోన రిజర్వాయర్‌కు ప్రస్తుతం నీటిని నింపుతున్న లెక్కన నిర్ధేశిత నీటిని నింపడానికి 464 రోజులు పడుతుందన్నారు. సంవత్సరంలో 365రోజులే. అంతేకాకుండా పంట కాలం కూడా 90 నుంచి 120రోజులు. ఈవ్యవధిలో రిజర్వాయర్‌కు నీరు అందించలేకపోతే వ్యవసాయం తిరోగమన దిశగా ఉంటుందన్నారు ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తాం...ప్రజల దాహార్తిని తీరుస్తాం అనే వాగ్ధానాలు రాయలసీమను రత్నాల సీమను చేయలేవు. ఒక అడుగు ముందుక రెండు అడుగులు వెనుకకు లాగా ఉన్న రాయలసీమ సాగునీటి రంగాన్ని తక్షణమే గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాయలసీమ సాగునీటి రంగంలో పురోగతిని సత్వరమే సాధించడానికి కృషి చేయాలన్నారు. బ్యాంకు రుణాల ద్వారా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టాలని దశరథరామిరెడ్డి అన్నారు.



సూర్య
బుధవారం | 25 సెప్టెంబర్ 2024

## విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అవసరం : ఎస్ఐ

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశనుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ సూచించారు. మంగళవారం బండి ఆత్మకూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను సాధించుకోవడానికి విద్యార్థి దశనే ఆయుధంగా మార్చుకోవాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇవ్ టీజింగ్ చేయరాదని చేస్తే ఫోక్సో చట్టం ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రేరేపిత క్రమశిక్షణకు దూరంగా ఉంటూ స్వీయ క్రమశిక్షణలో అలవర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే హెచ్ఎం దృష్టికి లేక తమ దృష్టికి తీసుకురావాలని ఎస్సై జగన్మోహన్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ జగన్మోహన్

## లొద్దిపల్లెలో ఇది మంచి ప్రభుత్వం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** లొద్ది పల్లె గ్రామంలో గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పమ్మ మాట్లాడుతూ ప్రజలకు ఉన్న సమస్యలను సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి పరిష్కరించాలని గ్రామంలో అభివృద్ధి గురించి చర్చించారు. అనంతరం టిడిపి నాయకులు పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఒక్కొక్కరికి ఏడు వేల చొప్పున పెన్షన్లు అందజేశామని విజయనగరం వరదల్లో విలవిలలాడుతున్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమించి బాధితులకు అండగా నిలిచారని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఆమె నెరవేర్చడమే తమకుటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ దిశగా ముందుకు సాగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మద్దిలేటి టిడిపి నాయకులు పెద్ద గిడ్డయ్య ఎర్రమల్లు మద్దిలేటి కర్రన్న గౌడ్ వెంకటస్వామి పలువురు టిడిపి నాయకులు గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతకందాల, అబ్బుల్లాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**వెలుగోడు, మేజర్న్యూస్ :** మండలంలోని గుంతకందాల, అబ్బుల్లాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కజొన్న పంటను పరిశీలించి ఆ పంటలో కత్తెర పురుగు, లద్దె పురుగు నివారణ కొరకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. సూచనలను రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా తెలియజేయాలని ఆయన సిబ్బందికి తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు వ్యవసాయ అధికారి, సర్పంచ్ వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ సుధారాణి, రైతు సేవా కేంద్రాల వివిఏలు అప్సర్, అంజిత్ కుమార్, గుంతకందాల సర్పంచ్ శివయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నందవరంలో వేలం పాట వాయిదా

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థాన ప్రాంగణం నందు పర్యవేక్షణ అధికారి హరిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కూల్డ్రింగ్ షాపు వేలం పాట నందు పాటదారులు ఎవ్వరూ డిపాజిట్ కట్టుటకు ముందుకు రానందున వేలంపాట వాయిదా వేశారు. తదుపరి వేలం అక్టోబర్ 3వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి కామేశ్వరమ్మ తెలిపారు.

# ముజఫర్‌నగర్‌లో ఇది మంచి ప్రభుత్వం

### పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి హాజరు

**కల్లూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100రోజులు పూర్తయిన సందర్భంగా పాణ్యం నియోజకవర్గం, కల్లూరు అర్బన్,32వ వార్డు,ముజఫర్ నగర్ లో మంగళవారం ఇది మంచి-ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది.ఈ సందర్భంగా 100రోజుల పాలన విజయాలను ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి,టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ లు ఇంటింటికి చేరుకుని ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ముజఫర్ నగర్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే చరిత రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల భోజన నాణ్యత విషయంలో పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో ప్రజలు డ్రైనేజీ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో మున్సిపల్ అధికారులతో మాట్లాడి త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నాయకులు టైలర్ నాగరాజు, ఖాజ బందే నవాజ్, గిరి, ఇబ్రహీం, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్



ఎన్.వి.రామకృష్ణ,మాజీ కార్పోరేటర్ సోమన్న, మైనారిటీ అధ్యక్షులు ఎస్. ఫిరోజ్,నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, జిల్లా కోశాధికారి పి.యు.మాదన్న,తలారి కృష్ణమనాయుడు, సంబధిత ప్రభుత్వ అధికారులు,ఉమ్మడి కూటమి టీడీపీ బీజేపీ జనసేనా పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాస్త్రవేత్తలు జాబితాలో ఆర్జీఎం అధ్యాపకులు



**పాణ్యం, మేజర్ న్యూస్:** అమెరికాలోని ప్రముఖ యూనివర్సిటీ స్టాన్ ఫోర్డ్ విడుదల చేసిన ప్రపంచ అత్యంత ప్రతిభా వంతుల శాస్త్రవేత్తల జాబితాలో ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన నలుగురు అధ్యాపకులు చోటు దక్కించుకున్నట్లు కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి గాను స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ప్రపంచంలోని శాస్త్రవేత్తల్లో రెండు శాతం మంది ప్రతిభా వంతులైన శాస్త్రవేత్తలను గుర్తించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మెకానికల్ ఇంజనీరింగ్ అండ్ ట్రాన్స్ పోర్ట్ విభాగంలో డాక్టర్ పి. సుదర్శన్ రెడ్డి 698 వ ర్యాంకు, డాక్టర్ పి. శ్రీదేవి 964 ర్యాంకు సాధించారన్నారు. అలాగే డాక్టర్ ఉపేంద్ర రజాక్ ఎనర్జీ విభాగంలో 1169 వ ర్యాంకు, డాక్టర్ బి జమాలయ్య అప్లైడ్ ఫిజిక్స్ విభాగంలో 5794 వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. వీరు ప్రచురించిన పలు సాంకేతిక అధ్యయనాల పేపర్లకు ఈ గుర్తింపు పొందినట్లు తెలిపారు. గత ఐదేళ్లుగా ఈ ర్యాంకుల జాబితాలో ఆర్జీఎం అధ్యాపకులకు చోటు లభిస్తుండడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను ఆర్జీఎం విద్యాసంస్థల అధినేత డాక్టర్ మిద్దె శాంతి రాముడు, ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్రప్రసాద్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ రామిరెడ్డి అభినందించారు.

## ప్రజలు మెచ్చేలా వందరోజుల పాలన



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అధికారం చేపట్టిన ప్రజా కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన ప్రజలు మెచ్చేలా సాగిందని టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మీది వేముల లొద్దిపల్లె గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మీది వేముల గ్రామంలో టిడిపి నాయకులు రామాంజనేయులు బుగ్గ రాముడు సూర్యకాంతం రెడ్డి వందరోజుల పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు ప్రతి గడపలోను ఇది మంచి ప్రభుత్వం మనసు ఉన్న ప్రభుత్వం అంటూ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే తాము చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ముందుకు వచ్చిన ఏకైక ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ లోని అన్ని వాగ్దానాలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కుమార్ సాయినాథ్ వీఆర్వో మహబూబ్ బాషా పంచాయతీ సెక్రెటరీ టిడిపి నాయకులు గోవిందు లోకనాయుడు రాజు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

### క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం కోసమే

## పొలం పిలుస్తుంది : ఏడిఏ



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం కోసమే పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపడుతున్నట్లు వ్యవసాయ డోన్ ఏడిఏ అశోక్ వర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్ఎస్ రంగాపురం, అంబాపురం గ్రామలలో వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంది, పత్తి, ఆముదం,కొర్రలు,మొదలగు ఖరీఫ్ పంటలలో వచ్చే తెగుళ్లు,,పురుగులు నివారణ గురించి రైతులకు వివరించారు. అంబాపురం గ్రామానికి నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త వెంకటరమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు మధు, బెన్ని రాజు రైతు సేవా కేంద్రం సిబ్బంది యశోద, భారతి,వైష్ణవి, సుధాకర్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ రవీంద్ర, శాంతి ప్రియ పాల్గొన్నారు.

### చంద్రబాబు పాలనలోనే

# ప్రజలకు సంక్షేమ పథకాలు

★ టీడీపీ ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ

★ పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న వీరభద్రగౌడ

**హొళగుంద, మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని టీడీపీ ఆలూరు తాలుక ఇన్‌చార్జీ వీరభద్రగౌడ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకోవడంతో ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనే నినాదంతో మంగళవారం హొళగుందలో ఆయనతో పాటు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పలువీధులలో తిరిగి ఇండ్లకు స్టిక్కర్లు అంటించారు.అంతకు ముందు రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన సభలో విరభద్రగౌడ మాట్లాడుతూ చెప్పిన ప్రకారంగానే వృద్ధులకు, వితంతువులకు రూ.4 వేలు,వికలాంగులకు రూ.6 వేలు ఫించన్లును అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా విఫలమైయిందని ఎద్దేవా చేశారు. దురదృష్టవశాతంగా ఒడిపోయాయని ఆదే నేను గెలిచి


పొలం పిలుస్తుంది కార్యక్రమంలో డ్రోన్‌ను పరిశీలిస్తున్న వీరభద్రగౌడ

ఉంటే అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళం విప్పేవాడినని చెప్పారు.ప్రభుత్వ హయాంలో వేదావతి, నగరడోణ ప్రాజెక్టులకు నిర్మిస్తామన్నారు .మార్లమడికి వద్ద హగరినదిపై వంతెన కిందకు ఉందని ఎత్తుగా నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపిస్తానన్నారు. మండలంలో రోడ్లు దుస్థితిపై కూడా ప్రతిపాదనను పంపిస్తానన్నారు. అనంతరం వ్యవసాయా దికారులు పొలంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఇన్‌చార్జీ విరభద్రగౌడ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ కార్యాక్రమంలో స్పెషల్ అధికారి


హొళగుందలో స్టిక్కర్లను అందిస్తున్న ఇన్‌చార్జీ విరభద్రగౌడ

నాగేశ్వరరావు, ఎంపిడిఓ సుహాసినమ్మ, ఏడిఏ సునిత, వేదమణి, వ్యవసాయాధికారి ఆనంద్ లోకదల్, ఎస్ఐ బాలనరసింహులు, ఏపిఓ భక్తవత్సలం, గ్రామ కార్యాదర్శి రాజశేఖర్, టీడీపీ ఆలూరు కన్వీనర్ అశోకియాదవ్, నాయకులు పంపనగౌడ, పంపాపతి, కాడసిద్దప్ప, మురళీధర్, ఎర్రిస్వామి, దిడ్డి వెంకటేష్, దుర్గయ్య, సుభాన్, బిజేపీ కన్వీనర్ ప్రసాద్, చిదానంద, మహేశ్, ఉలిగన్న, జనసేన అశోక్, గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సదుపాయాలు కల్పిస్తాం

**- ఆటలపోటీల్లో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావాలి**

**- ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్**

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఆటల పోటీల్లో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని, క్రీడాకారులకు సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో నియోజకవర్గ స్థాయి స్కూలు ఆటల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించుకునేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల కలలను నేరవేర్చేందుకు ప్రయత్నించాలని తెలిపారు. ఆటల పోటీలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. అనంతరం డిఎస్పీ వెంకట్రామయ్య మాట్లాడుతూ, 18 సంవత్సరాల్లోపు విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, బాగా చదువుకొని మంచి మార్గంవైపు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, డిఎస్పీ వెంకట్రామయ్య, పురుషోత్తం చౌదరి, శ్రీధర్ రెడ్డి, బత్తిన లోక్‌నాథ్, తిమ్మయ్య చౌదరి, ఎంఈఓ రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు చందునాయక్, రాజేష్, పాండు, హనుమన్న, మధు రంగా, తదితరులు పాల్గొన్నారు..



క్రీడాకారులతో ఎమ్మెల్యే

## తక్కువ వ్యయంతో అధిక దిగుబడి

### వారంలో రెండు రోజులు పాటు 'పాలం పిలుస్తోంది '

**బండి ఆత్మకూరు రూరల్ మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని ఏడిఏ సరళమ్మ తెలిపారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి స్వాతి, వెటర్నరీ, డాక్టర్ గౌసియాలతో కలిసి ఈర్నపాడు ,ఏ కోడూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ తక్కువ పెట్టుబడిలతో ఎక్కువ దిగుబడి లక్ష్యంగా వ్యవసాయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. మెరుగైన సాగు పద్ధతులు అవలంబించడం ద్వారా రైతుల ఆదే స్థాయి పెరుగుతుందని వారు తెలిపారు. వరి సాగు చేస్తున్న రైతులకు వరి పంటలో ఆశించు పురుగు వాటి నివారణ పద్ధతులు, కాంప్లెక్స్ ఎరువులను తక్కువ మోతాదులో వాడాలని సూచించారు. సల్ఫర్ వాడగానే తగ్గించడం ద్వారా వేరు కుళ్ళును నియంత్రించవచ్చున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండలంలో మంగళ బుధవారాలలో నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎ లు స్రామాట్, వెటర్నరీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



ఏ కోడూరు లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

## బేతంచెర్ల సబ్ రిజిస్టర్‌గా సి.వనితలక్ష్మి

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచర్ల సబ్ రిజిస్టర్ గా సి. వనిత లక్ష్మి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా బేతంచర్ల సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న కరీం ఆత్మకూరుకు బదిలీపై వెళ్లగా, నంద్యాల జాయింట్ 2లో సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న సి. వనిత లక్ష్మి బేతంచర్లకు బదిలీ అయ్యారు.



## వేతనాల కోసం సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన




**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా సమగ్ర శిక్ష లో పని చేస్తున్న 600 మందికి పైగా ఉద్యోగస్తులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా లోని అన్ని మండల వనరుల కేంద్రాల్లో ప్లేకార్డ్స్ పట్టుకొని భోజన విరామం సమయంలో నిరసన తెలిపారు. రెండు నెలలు కావస్తున్న జీతం ( ఆగస్టు) వేతనం ప్రభుత్వం నుంచి అందలేదని వాపోయారు. కార్యక్రమంలో రాష్ట్ర సమగ్ర శిక్ష జేఏసీ సెక్రెటరీ ఎం.చంద్రశేఖర్, కర్నూలు జిల్లా సమగ్ర శిక్ష జేఏసీ కమిటీ రాజు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.యూలో రక్తదానశిబిరం




**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** జాతీయసేవాపథక దినోత్సవం సందర్భంగా రాయలసీమ విశ్వవిద్యాలయంలో రక్తదానశిబిరం నిర్వహించడం శుభపరిణామమని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్ ఆదేశాల మేరకు వర్సిటీ ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో ఇలాంటి మంచికార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. కర్నూలు తలసేమియా పీపుల్ వెల్ఫేర్ సొసైటీవారితోపాటు, కర్నూలు బ్లడ్బ్యాంకువారి సహకారంతో విశ్వవిద్యాలయ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు ఎంతో అవసరమయ్యే రక్తాన్ని దానంచేయడానికి వర్సిటీ విద్యార్థులు ముందుకురావడం అభినందనీయమని వర్సిటీ డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య పి.వి. సుందరానంద్ అన్నారు. రక్తదానంపట్ల విద్యార్థుల్లో మరింత అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపడతామని వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వై. హరిప్రసాదరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ ఇద్దరూ రక్తదానంచేసి విద్యార్థినీ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు. సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2వ తేదీవరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛతాహీ సేవా పక్షోత్సవాల సమయంలోనే జాతీయసేవాపథక దినోత్సవాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని వర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజు తెలిపారు. నేటి శిబిరంలో మొత్తం 42మంది రక్తదానం చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు తలసేమియా పీపుల్ వెల్ఫేర్ సొసైటీ ప్రధానకార్యదర్శి జి. సురేష్బాబు, సభ్యులు వి. రమేష్, వర్సిటీ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె. వెంకటరత్నం, డాక్టర్ బి. విజయుడు, డాక్టర్ నాగచంద్రుడు, శివప్రసాదరెడ్డితోపాటు వివిధ విభాగాల విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్‌లో భాగస్వాములై

## విద్యార్థులు సేవ చేయడం అమోఘం

**- ఆర్డీవో మల్లికార్జునరెడ్డి**




మాట్లాడుతున్న ఆర్డీవో మల్లికార్జునరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా నంద్యాల ఆర్డీవో మల్లికార్జునరెడ్డి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవం, స్టోరేజీ వాటర్ ట్యాంక్ గురించి అవగాహన సదస్సు, స్వచ్ఛతా హీ సేవా ప్రచారంలో భాగంగా విద్యార్థుల ప్రసంగాలు నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ పోగ్రాం అధికారిణి రమణమ్మ విద్యార్థులకు సమాజ సేవ, ఇతర విషయాలను వివరించారు. ఆర్డీవో మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని విని చాలా మంది కళాశాల విద్యార్థులు దేవాలయాల్లో సేవ చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎన్‌ఎస్‌ఎస్‌లో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ చైతన్యపరిచారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ ఎంత ముఖ్యమో తెలిపారు. విద్యార్థులు రాష్ట్రపతి, ప్రధానమంత్రితో కలిసిమెలసి ఉండే అవకాశం ఉందన్నారు. స్వచ్ఛంద సేవకులు ఎన్‌ఎస్‌ఎస్‌లో భాగమయ్యేలా ప్రేరేపించారు. స్వచ్ఛతా హీ సేవా ప్రచారంలో భాగంగా అక్టోబర్ 2వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం ఆర్డీవో మల్లికార్జునరెడ్డిని ఘనంగా సత్కరించారు.

# పకడ్బందీగా ఫ్రీహోల్డ్ పునః పరిశీలన చేయండి

- రెవెన్యూ సిబ్బందికి జాయింట్ కలెక్టర్ సూచన
- బండిఆత్మకూరులో భూముల వెరిఫికేషన్ ఆకస్మిక పరిశీలన



రెవిన్యూ సిబ్బందితో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:** ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను నిబంధనల మేరకు పక్కగా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ అన్నారు. బండిఆత్మకూరు మండలంలో జరుగుతున్న ఫ్రీ హోల్డ్ భూముల రీ వెరిఫికేషన్ ప్రక్రియను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో ఫ్రీహోల్డ్ చేసిన భూములు ఎన్ని ఎకరాలు, పరిశీలన పూర్తి చేసినవి భూమలను అధికారులకు అడిగితెలుసుకున్నారు. అనుమతించినవి, తిరస్కరించినవి ఎన్ని, అనుమతించిన వాటికి నిబంధనల మేరకు పరిశీలన పూర్తి చేశారా, తిరస్కరిస్తే వాటికి గల కారణాలు సహేతుకంగా ఉన్నాయా, తదితర అంశాలలో తహాశీల్దారు, డి టి ,విఆర్ఓ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.బండి ఆత్మకూరు మండలం వ్యాప్తంగా 2098 ఎకరాలు గాను 1580 మంది లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించారు. ఈనెల 26వ తేదీ లోపు పకడ్బందీగా పరిశీలన చేసి నివేదికలు అందివ్వాలని తహసిల్దార్ ఆల్ఫ్రెడ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసు, డిటి హరిత, మండల సర్వే కరీముల్లా, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# భయభ్రాంతులకు గురిచేస్తున్నారు

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండలంలో తెలుగుదేశం నాయకులు భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ కేసులు పెడుతామంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పులుసురైల్వేఈరన్న, పులుసురాజు, పులుసు నారాయణ తెలిపారు. గతంలో వైకాపా పార్టీకి పనిచేయడం వల్ల మాపై దాడులు చేస్తున్నారన్నారు. సంబంధంలేని భూకబ్జాలు, కర్ణాటక మద్యంతోపాటు అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారంటూ తెలుగుదేశం నాయకులు అరోపిస్తున్నారన్నారు. అయితే ఎవరో జగనన్నకాలనీలో ఫ్లాట్‌లను అమ్మితే మీరు అమ్మినారు. ప్లాట్లు ఆక్రమించుకున్నారంటూ తమపై ఆరోపించారన్నారు. ఈ విషయంపై తెలుగుదేశంనాయకులును అడుగగా తమపై దాడిచేశారని వారు వాపోయారు. ఈ విషయంపై స్టేషన్‌లో ఫిర్యాదుచేస్తే పోలీసులు పట్టించుకోవడం లేదని మళ్ళీ మాపైనే అక్రమ కేసులు పెడుతామని పోలీసులు బెదిరిస్తున్నారని వారు వాపోయారు. కావున మాకు రక్షణ కల్పించాలంటూ వారు జిల్లా అధికారులను కోరారు.

## గ్రామలలో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు..ఎస్సై నాగార్జున రెడ్డి



**గడివేముల, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో గొడవలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని గడివేముల ఎస్సై నాగార్జునరెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన పెసరవాయి గ్రామంలో మంగళవారం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి గొడవలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. గ్రామంలో పేకాట, నాటసారవిక్రయము ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పమన్నారు. చిన్నపిల్లలు, మహిళలపై జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మండ్రు వీధిలో టిడిపి వందరోజుల పండుగ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు మంగళవారం తుమ్మండ్రు వీధిలో ఉమ్మడి ఎన్డీఏ ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వంద రోజుల్లో చేపట్టిన సంక్షేమం అభివృద్ధి గురించి వివరించారు. వార్డు ఇంచార్జి విష్ణువర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు సింగం వెంకట సుబ్బమ్మ,12వవార్డు ఇంచార్జ్ భాస్కర్ యాదవ్, హనుమంత రెడ్డి, రామా చారి, షరీఫ్, హకీం,సూలంనరసింహులు,శీను, సచివాలయ శానిటరిఅధికారి బాలస్వామి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

## వెల్దుర్తి ఎంపీడీవో గా ఏం. హెచ్ సుహాసినమ్మ



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:**

ఉమ్మడి జిల్లాలలోని ఎంపీడీవోల బదిలీల్లో భాగంగా ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆదేశాల మేరకు హొలగుంద మండలం నుండి వెల్దుర్తి మండలము ఎంపీడీవో గా ఎం. హెచ్ సుహాసినమ్మను నియమించినట్లు అధికారులు తెలిపారు. అలాగే కర్నూలు మండలం, పి. రుద్రవరం పంచాయతీ నుండి వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా కె. లక్ష్మీకాంత్ ను నియమించినట్లు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం..



**డోన్,మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని టీడీపీ సీనియర్ నేత టి.ఈ పెద్ద కేషవయ్య గౌడ్ అన్నారు.మంగళవారం డోన్ టౌన్ 14వ వార్డు కొండపేట గుత్తి రోడ్డు లో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది టి.ఈ పెద్ద కేశవయ్య గౌడ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలన మంచి ప్రభుత్వం గురించి ప్రజలకు తెలియపరచడం ప్రచారం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ టీ ఈ శేషఫని గౌడ్, చక్రపాణి గౌడ్, శేఖర్ గౌడ్, రాంభూపాల్, శ్రీరాములు గౌడ్ రాజా టాకీస్ శేషన్న గౌడ్, రామంజి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి

**డోన్,మేజర్ న్యూస్:** డోన్ నియోజకవర్గస్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల క్రీడా పోటీలు నిర్వహించినట్లు కోఆర్డినేటర్ సుధాకర్ తెలిపారు. డోన్ , పాతపేట,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన కోట్ల విజయభాస్కరరెడ్డి స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంనకు హాజరైన అతిథులు డోన్ మునిసిపల్ వైస్ చైర్మన్ హరికిషన్, మర్రి రమణ, శేషిరెడ్డి, అర్జున్ రెడ్డి,పంచాయతీ రాజ్ ఇఇ గంగాధర్, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మాట్లాడుతూ క్రీడలు శరీరక పరిపుష్టిని ఇస్తాయని, శరీరందృఢంగా తయారవుతుందని,మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని, చదువుతో పాటు క్రీడలలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.ఈసందర్భంగా అతిథులకందరికీ శాలువా కప్పి సన్మానించారు. వాలీబాల్, కబడ్డీ, తదితర పోటీలను ప్రారంభించి, ఇరుజట్లను పరిచయం చేశారు. ఈ పోటీలలో గెలుపొందినవారిని జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్, కబడ్డీ అసోసియేషన్ నుంచి మద్దిలేటి తో పాటు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ శ్రీనివాసులు, సునీల్, వెంకట నాయక్, శ్రీకళ, నారాయణ,లూదెమ్మ, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, సుజాత ,లక్ష్మణ్ దాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనా దిశగా ప్రభుత్వం అడుగులు- ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



**సి.బెలగల్ ,మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామ పంచాయతీ నందు మంగళవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ మదక్క ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాత బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం 100 రోజుల పాలనలో అందించిన సంక్షేమం గురించి వివరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టేజ్ మీదకు చేరుకుని ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలు అవ్వతాతలకు, వితంతులకు, పెన్షన్ 3000 నుండి ఇచ్చిన మాట ప్రకారం 4000 వెలకు పెంచి, వికలాంగులకు 4000 వేల నుండి 6000 వేలకు పెంచి నెల ఒకటో తేదీన ఇంటివద్దనే అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు.అకాల వర్షాలతో బుడ్డమేరు వాగు తెగి విజయవాడ పూర్తిగా నీట మునిగి జన జీవనం ఒక్క సారిగా సర్వం కోల్పోయిన సందర్భంలో రాత్రనక పగలనక అక్కడే ఉంటూ ప్రజల యోగక్షేమాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారికి కావలసిన నిత్యవసర సరుకులు అందిస్తూ అధికారులతో పాటు నిద్రలేని రాత్రులు గడిపి విజవాడకు మునుపటి రూపం తీసుకువచ్చారు. ఇది మన ముఖ్యమంత్రి వున్న చిత్తశుద్ధి. అక్టోబర్ నుండి కొత్త పెన్షన్ అందించే కార్యక్రమము నిర్వహించి అర్హులైన వారికి పెన్షన్ అందించే కార్యక్రమము చేపడతామన్నారు. రాబోయే విజన్ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపేందుకు ఇప్పటినుండే ప్రజలను భాగస్వాములుగాచేసి రాష్ట్ర అభివృద్ధి బాటలు వేయబితున్నారు. అధికారులు ప్రజలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందెలాగున కృషి చేయాలన్నారు. అనంతరం ఉన్నత పాఠశాల సందర్శించి అమ్మకు మొక్క పేరుతో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ ఏసీ రాముడు, మండల ప్రత్యేకాధికారి శ్యామల, ఈఓఆర్డి సందీప్, సచివాలయం సిబ్బంది టీడిపి నాయకులు మండల కన్వీనర్ గోవింద్ గౌడ్,అమర్నాథ్, చిన్న తిమ్మప్ప, చంద్రశేఖర్, ధనుంజయ్, భీమన్న, బాలాజీ వెంకటేష్, తిమ్మందొడ్డీ సర్పంచ్ సూర్యచంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాన్ ఆదేశాల మేరకు మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సూచనలతో మండల కేంద్రమైన కొలిమిగుండ్ల మరియు చుట్టు ప్రక్కల గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం ఇంటింటి కార్యక్రమం టీడీపీ మండల కన్వీనర్ మూలే రామేశ్వరరెడ్డి, ఉలవల నరసింహుడు, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. 100రోజుల కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని మెగా డి.ఎస్.తో ఉపాధ్యాయుల పోస్టు భర్తీ చేయడం ఈనెల 1వ తేదీన ఫించన్‌లు పంపిణీ గత ప్రభుత్వపు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తేదీనే జీతాలివ్వడం , ప్రతి పేదవాడికి ఆకలి తీరుస్తూ అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం నుంచి మంచి కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొట్టుస్వామి, పుల్లయ్య, భవాని, శేఖర్, చంద్ర మోహన్, సీత, రామయ్య, గొల్ల మద్దయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.



-సూపర్ సిక్స్ పథకాలు ఎగ్గొట్టిన చంద్రబాబు

- వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి

# తిరుపతి లడ్డుపై తప్పుడు ప్రచారం చేస్తే అనుభవించక తప్పదు..

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు రాజకీయాల కోసమే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, దేవుడి లడ్డుపై తప్పుడు ప్రచారం చేస్తే అనుభవించక తప్పదని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం గోనెగండ్లలో వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎస్వీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డుపై విష్రచారం చేస్తున్నారన్నారు. పశువుల కొవ్వుతో తయారు చేసిన నేయ్యితో లడ్డు తయారు చేసున్నారని చంద్రబాబు ప్రచారం చేసు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ఢిల్లీకి ఎప్పుడు వెళ్లిన తిరుపతి లడ్డును తీసుకెళ్లి అక్కడ కేంద్ర మంత్రులకు ఇస్తున్నారంటే తిరుపతి లడ్డు పవిత్రమైన లడ్డు అనే కాదా అని ప్రశ్నించారు. అటువంటి లడ్డుపై తప్పుడు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి

ప్రచారం చేస్తున్న బాబుకు దేవుడు తొందర్లోనే గుణపాఠం చెప్పుతాడని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 150 కోట్ల భారతీయుల మనోభావాలను దెబ్బతియాడానికే చంద్రబాబు చూస్తున్నారని మండిపడ్డారు. విజయవాడకు వరదలు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే 10రోజులు కూడా వరద బాధితులను బాబు ఆదుకోలేదని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్కు మెడికల్ సీట్ల వస్తే వద్దని అడ్డుకున్నా నాయకుడు చరిత్రలో ఒకే ఒక్క నాయకుడు చంద్రబాబు నాయుడని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో ఒకే సంవత్సరంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చిన నాయకుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఒక్కడే అన్నారు. అటువంటి కళాశాలలను ప్రవేటీకరణ చేయడానికి చంద్రబాబు నాయుడు పునుకున్నాడని, దీంతో విద్యార్థులు, తల్లి దండ్రులు చంద్రబాబుపై మండిపడుతున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు ఏనాడు ఇచ్చిన మాటపై నిలబడిన దాఖలాలు లేవని, సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో ప్రజలను మరోసారి మోసం చేశాడని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలు అమ్మకు వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగభృతి, ఉచిత బస్సు తదితర పథకాలను ఎగురగొట్టి మంచి ప్రభుత్వం అని ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు అన్ని రంగాల్లో పూర్తిగా విఫలం చెందారన్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. జిల్లాలో వైఎస్సార్సీపీ నాయకుల సమన్వయంతో ముందుకు వెలతామని,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు అన్యాయం జరిగితే అందరం కలిసి కట్టుగా వెళ్లి అన్యాయాన్ని ఎదుర్కొంటామని చెప్పారు. కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. రుద్రగౌడ్, బుట్టా శివనీలకంఠ, బుట్టా ప్రతుల్, ఎంపీపీ టీ. నసురుద్దీన్, వైస్ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, బందెనవాజ్, శ్రీరామ్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గడ్డం నారాయణ రెడ్డి, అల్లాబా, గోవింద్, నాయుడు, చికెన్ రాజా, అక్బార్, మాబువలి, నదిముల్లా, రాముడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

APPSC/ TGPSC GROUP-2 Exam

# శాతవాహనులు : ఆలోచిస్తే ఆన్సర్ వస్తుంది..!

**శాతవాహనులు**

**పక్క రాష్ట్రాల పేపర్స్‌లో అడిగిన డైరెక్ట్ ప్రశ్నలతో పాటు మన రాష్ట్ర పరీక్షల్లో అడిగిన ప్రీవియస్ ప్రశ్నలు కూడా!**

**1. నాలుగు వందల యాభై సంవత్సరాలు 30 మంది శాతవాహన రాజులు పరిపాలించారు అని రాజుల పేర్ల జాబితాను ప్రకటించినది?**
1. సోమదేవయసూరి – కథా సరిత్సాగరం
2. ఉద్యోదన–కువలయమాల
3. రాజధర్మ ప్రకరణం, సహాయ సంపత్తి తెలిపే మత్స్య పురాణం
4. ఆంధ్రభృత్య వంశాన్ని తెలిపే ఆదిపురాణం

**2. శర్వవర్మ రాసిన కాతంత్ర వ్యాకరణం ప్రధానంగా ఎందుకొరకు రాయబడింది?**
1. ఒక శాతవాహన చక్రవర్తికి సంస్కృతం నేర్పేటందుకు రాయబడింది.
2. ఈ గ్రంథం శాతవాహనుల కాలంలో అన్ని వయసుల విద్యార్థుల అధ్యయనం కొరకు రాయబడింది.
3. 1 మరియు 2 కూడా నిజమే
4. ఒకటి మాత్రమే నిజం

**3. త్రిసముద్రాధిపతి, త్రిసముద్రతోయ పీతవాహన, నవనగరస్వామి, అద్వితీయ బ్రాహ్మణ : ఈ నాలుగు బిరుదులతో క్రింది ఆప్షన్స్‌లో సంబంధం లేని వారిని గుర్తించండి.**
1. రెండో శాతకర్ణి 2. యజ్ఞశ్రీ శాతకర్ణి
3. గౌతమీపుత్ర శాతకర్ణి
4. వాశిష్ఠపుత్ర ద్వితీయ పులోమావి

**4. శాతవాహనరాజులు తమ నిర్మాణాలలో అనుసరించిన వాస్తుశైలిని గుర్తించండి**
1. గోథిక్
2. రాతి గుహలపై పెయింటింగ్స్ 3. పీఠ్రా
4. సహజ రాతి గుహలను తొలచడం.

**5. ఆయక స్తంభాలు – ఈ కాన్సెప్ట్ ఏ మతానికి చెందిన నిర్మాణం?**
1. బౌద్ధం 2. జైనం
3. వైదికం 4. పార్శి

**6. గౌతమీపుత్ర శాతకర్ణి నహపాణుడితో ఎన్ని సంవత్సరాలు యుద్ధం చేయవలసి వచ్చింది?**
1. 23 2. 24 3. 18 4. 16

**7. ఈ క్రింది వానిలో ఏశాసనం శాతవాహనుల కాలం నాటి పట్టణాల పాలనను తెలియపరుస్తుంది?**
1. మేకదోని శాసనం 2. కుభీరుడి శాసనం
3. నాసిక్ శాసనం 4. నానేఘాట్ శాసనం

**8. సాంచి స్థూపానికి దక్షిణ తోరణం పునరుద్దరించిన శాతవాహన రాజు?**
1. మొదటి శాతకర్ణి 2. రెండో శాతకర్ణి
3. గౌతమీపుత్ర శాతకర్ణి 4. యజ్ఞశ్రీ శాతకర్ణి

**9. శాతవాహనులు–శకుల మధ్య తరచుగా ఘర్షణలకు కారణమయిన అంశాన్ని గుర్తించుము?**
1. జాతివైరం 2. కొంకణ్ తీరం
3. కోరమండల్ తీరం 4. మలబార్‌తీరం

**10. నాగులతో వైవాహిక సంబంధాలను నెరపిన శాతవాహన చక్రవర్తిని గుర్తించండి?**
1. శాతకర్ణి 2. హాలుడు
3. రెండో పులోమావి 4. యజ్ఞశ్రీ శాతకర్ణి

**11. శాతవాహనుల శాసనాల్లో గానీ, సాహిత్యంలో గాని మనకు అతి తక్కువగా కనపడే భాష ఏది?**
1. తెలుగు 2. ప్రాకృతం
3. దేశీ 4. సంస్కృతం

**12. శాతవాహన ముప్పై మంది రాజులలో గాథాసప్తశతిని రాసిన గ్రంథకర్త ఎన్నవ రాజు?**
1. 18వ 2. 17వ 3. 15వ 4. 23వ

**13. నాగానిక నానేఘాట్ శాసనాన్ని ఎవరి పాలనా కాలంలో వేసింది?**
1. మొదటి శాతకర్ణి 2. రెండవ శాతకర్ణి
3. నాగానిక తన పరిపాలనా కాలంలో వేసారు
4. నాగానిక, తన పెద్ద కుమారుడు వేదశ్రీ పాలనా కాలంలో వేసారు.

**14. మహారాష్ట్రలోని జోగల్‌తంబి నాణెములు ఇందువలన ప్రసిద్ధి?**
1. అతిపెద్ద టంకశాల నిర్మాణం జరిగింది.
2. యుద్ధ మూలాలు
3. స్వచ్ఛమయిన బంగారంతో చేయబడి ఉండుట
4. అతిపెద్ద ఫోటిన్ నాణెముల నిధి లభించడం.

**15. హాలుడి గాథాసప్తశతి మహారాష్ట్రీ ప్రాకృతంలో రాయగా, గుణాఢ్యుడి బృహత్కథ రాయబడింది ఏ భాషలో?**
1. ప్రాకృతం 2. అపభ్రంశం
3. పైశాచిక అపభ్రంశ ప్రాకృతం
4. సంస్కృతం

**16. ద్వితీయ పులోమావికి ముందుగా శాతవాహన రాజ్యాన్ని పాలించిన రాజును గుర్తించుము.**
1. యజ్ఞశ్రీ శాతకర్ణి 2. గౌతమీ పుత్ర శాతకర్ణి
3. రెండో శాతకర్ణి 4. కుంతల శాతకర్ణి

**17. ఒక శాతవాహన రాజుకాలంలో దక్షిణాదిన మొదటి రాజనీతి గ్రంథం రాయబడింది. అది ఏ రాజు కాలంలో జరిగింది?**
1. మొదటి శాతకర్ణి 2. హాలుడు
3. యజ్ఞశ్రీ శాతకర్ణి 4. గౌతమీ పుత్ర శాతకర్ణి

**18. శాతవాహనుల గురించి ఘనంగా చెప్పటానికి ఈ క్రింది వానిలో ఒకటి ఆధారం కాదు?**
1. పురాణాలు 2. శాసనాలు
3. విదేశీ రచనలు 4. నాణెములు
5. ఇతిహాసాలు

**19. శాతవాహనుల కాలంనాటి భౌగోళిక సూచీ గుర్తింపులో 'చకోర' అనునది?**
1. పర్వతానికి గుర్తింపు 2. నదికి గుర్తింపు
3. మైదానానికి గుర్తింపు 4. అడవుల గుర్తింపు






**20. శాతవాహనుల భౌగోళిక సామ్రాజ్యం చాలావరకు దక్షిణాదిన ఏ రాష్ట్రం సరిహద్దులో విస్తరించి లేదు?**
1. కేరళ 2. కర్నాటక
3. తమిళనాడు 4. తెలంగాణా

**21. గౌతమీపుత్ర శాతకర్ణి ఆక్రమించిన రాజ్యాలలో 'అసిక' ఒకటి. ఇది కృష్ణా మరియు గోదావరిల మధ్య ప్రాంతాన ఉంది. కాగా దీని రాజధాని ఏది?**
1. రిషిక 2. ధరణికోట
3. అమరావతి 4. ప్రతిష్ఠానపురం

**22. ఏ శాతకర్ణి రాజు తన పేరుముందు శ్రీశైల పర్వతశ్రేణుల పేరును చేర్చుకొని పిలువబడినాడు?**
1. చంద్రశ్రీ శాతకర్ణి (29వరాజు)
2. చకోరశాతకర్ణి (21వ రాజు)
3. సుందర శాతకర్ణి (20వ రాజు)
4. మేఘస్వాతి శాతకర్ణి (9వ రాజు)

**23. శాతవాహన చక్రవర్తులలో ఏ చక్రవర్తి వినాయకుడికి ప్రతిరూపంగా పరిగణించబడినాడు?**
1. పులోమావి రెండు
2. పులోమావి మూడు
3. ఏడో చక్రవర్తి లంబోదర శాతకర్ణి
4. స్కంద శాతకర్ణి

**24. శాతవాహన సామంతులు మహా భోజులు. కాగా వీరు ఏ శాసనంలో చెప్పబడినారు?**
1. కన్హేరీ శాసనం 2. కార్లే శాసనం
3. కొడవలి శాసనం 4. మేకదోని శాసనం

**25. శకరాజు నహపాణుడిని మాంబేనస్ అని పేర్కొన్న అకౌంట్ ఏది?**
1. ప్లిని రచనలు 2. స్ట్రాటో రచనలు
3. పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సి
4. హిప్పోలస్ అకౌంట్స్

**26. 'నిగమ సభలు' ఎందుకు ఉద్దేశించబడినవి?**
1. మున్సిపల్ 2. రూరల్
3. పంచాయత్ 4. మెగాసిటీస్

**27. గౌతమి బాలాశ్రీ నాశిక్ శాసనం ఎవరిని 'దక్షిణ పథేశ్వర' అని పేర్కొన్నది?**
1. గౌతమీపుత్ర శాతకర్ణి 2.యజ్ఞశ్రీ శాతకరి
3. వాశిష్ఠిపుత్ర ద్వితీయ పులోమావి
4. హాల శాతవాహనుడు

**28. శాతవాహనులకి–శకులకి ఏ ఓడరేవు వద్ద సముద్రంలో భీకర యుద్ధం జరిగింది?**
1. బరుకచ్ఛం (బ్రోచ్)
2. మైసోలియా (మచిలీపట్నం)
3. కల్యాణి (మహారాష్ట్ర)
4. మలబార్ (కేరళతీరం)

**29. 'క్షహరాటవంశ నిరవశేషకర' బిరుదు పొందిన శాతవాహన చక్రవర్తి?**
1. యజ్ఞశ్రీ శాతకర్ణి 2. హాలుడు
3. గౌతమీపుత్ర శాతకర్ణి
4. చకోరపుత్ర శాతకర్ణి

**30. అత్తా–కోడళ్ళ అన్యోన్యానురాగం తెలుపబడిన శాతవాహనుల కాలంనాటి గ్రంథం ఏది?**
1. హాలుడి గాథాసప్తశతి 2. గుణాఢ్యుడి బృహత్కథ
3. కుతూహలుని లీలావతి పరిణయం
4. ఉద్యోదనుని కువలయమాల

**జవాబులు :**
1)3, 2)3, 3)1, 4)4, 5)1, 6)3, 7)2, 8)2, 9)2, 10)1, 11)1, 12)2, 13)4, 14)2, 15)3, 16)2, 17)3, 18)5, 19)1, 20)1, 21)1, 22)2, 23)3, 24)1, 25)3, 26)1, 27)3, 28)3, 29)3, 30)1



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## ఏపీ టెట్ హాల్ టికెట్లు...!

ఏపీ టెట్ హాల్ టికెట్లు విడుదలయ్యాయి. అక్టోబర్ 3వ తేదీ నుంచి రెండు సెషన్లలో 18 రోజుల పాటు టెట్ రాత పరీక్షలు జరగనున్నాయి. మొదటి సెషన్ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనుంది. రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగనుంది.

**హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే విధానం..**

- ముందుగా అభ్యర్థులు టెట్ అధికారిక వెబ్‌సైట్ https://aptet.apcfss.in ను సందర్శించాలి.
- హెూం పేజీలో కనిపించే హాల్ టికెట్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.అప్పుడు కొత్త విండో ఓపెన్ అవుతుంది.
- అందులో క్యాండిడేట్ ఐడీ, పుట్టిన తేదీ వివరాలను ఇవ్వడంతో పాటు సరైన వెరిఫికేషన్ కోడ్ ఎంటర్ చేయాలి.
- వివరాల నమోదు తర్వాత లాగిన్‌పై క్లిక్ చేస్తే టెట్ హాల్ టికెట్ డిస్‌ప్లే అవుతుంది. అప్పుడు హాల్ టికెట్‌ను ప్రింట్ లేదా డౌన్‌లోడ్ చేసుకోవాలి.

**ఏపీ టెట్ మాక్ టెస్ట్‌లు...**

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జులై 2024 పరీక్షలకు సంబంధించిన ఆన్‌లైన్ మాక్ టెస్టులు నిర్వహిస్తున్నారు. మోడల్ పేపర్లు https://cse.ap.gov.in వెబ్‌సైట్లో అందుబాటులో ఉంటాయి. ఏపీ టెట్ 2024 అధికారిక వెబ్‌సైట్ https://aptet.apcfss.in ద్వారా పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.

## రైల్వేలో 8,113 పోస్టుల భర్తీ..!



భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వివిధ నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీ (అండర్ గ్రాడ్యుయేట్) లకు సంబంధించి ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 3,445 పోస్టులను భర్తీ చేయనుంది. ఈ పోస్టు లలో ఆర్‌ఆర్‌బీ సికింద్రాబాద్‌లో 89 పోస్టులు ఉన్నాయి.

**పోస్టుల ఖాళీల వివరాలు..**

కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్ పోస్టులు: 2,022
అకౌంట్స్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులు: 361
జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులు: 990
ట్రైన్స్ క్లర్క్ పోస్టులు: 72

కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్, ట్రైన్స్ క్లర్క్ పోస్టులకు కనీసం 50 శాతం మార్కులతో 12వ తరగతి లేదా ఇంటర్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అకౌంట్స్ క్లర్క్ కమ్ టైపిస్ట్, జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్ పోస్టులకు ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు ఇంగ్లిష్/ హిందీలో టైపింగ్ ప్రావీణ్యం ఉండాలి. అభ్యర్థుల వయసు జనవరి 1, 2025 నాటికి 18 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ సెప్టెంబర్ 21, 2024న ప్రారంభమైంది. అక్టోబర్ 20, 2024వ తేదీతో ముగుస్తుంది. దరఖాస్తు సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ కేటగిరీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ, ఎస్టీ, ఈఎస్ఎం, ఈబీసీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులు రూ.250 వరకు చెల్లించాలి. దరఖాస్తు ఫీజు చెల్లింపు చివరి తేదీ అక్టోబర్ 22, 2024.

### సూపర్‌సిక్స్ పథకాలను

# అమలు చేసి తీరుతాం : ఎమ్మెల్యే భూమా

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్‌:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్‌సిక్స్ పథకాలను తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేసి తీరుతారని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామ సచివాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరయ్యారు. మండల టీడీపీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చే దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చుతామని కూటమి ప్రభుత్వం ఏర్పాటయి కేవలం 100రోజులు మాత్రమే అయ్యిందని ఇది గుర్తు పెట్టుకొని వైసీపీ నాయకులు మాట్లాడాలని ఆమె సూచించారు. దేశంలోనే ఏపీని 2047 నాటికి అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో సి.ఎం చంద్రబాబునాయుడు అహర్నిషలు శ్రమిస్తున్నారని దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల్లో ఇచ్చిన 5వాగ్దానాలను నెరవేర్చడం జరిగిందని అధికారం లోకి వచ్చిన వెంటనే 3000వేల ఫించన్‌ను 4000వేలకు పెంచడం జరిగిందని గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి భూములను దోచుకోవాలని చూశారని అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేయడం జరిగిందని గ్రామ పంచాయితీలకు 15వ ఫైనాన్స్ ద్వార సర్పంచ్‌లకు నిధులిచ్చి గ్రామాలలో అభివృద్ధి చేయడానికి ముందున్నారని ఆమె తెలిపారు. అలాగే దివ్యాంగులకు 4వేల నుంచి 6వేల రూపాయలకు ఫించన్ పెంచడం జరిగిందని మెగా డి.ఎస్.సి ద్వార 16,437 టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి మొదటి సంతకం పెట్టడం జరిగిందని అలాగే అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామాలలో ఉపాధి హామి పథకం కింద రహదారులు మురుగు కాల్వలు నిర్మిస్తామన్నారు. రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెలుతుందని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో రీ సర్వే చేసిన భూములను రిజిస్ట్రేషన్లు చేయకుండా ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఆమె అన్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు నిత్యం గ్రామస్థాయి టీడీపీ కార్యకర్తల నుండి స్టేట్ సి.ఎం వరకు సహాయక చర్యల్లో పాల్గొనడమేకాకుండా ఎవరికి తోచినంత వారు సహాయ సహకారాలు అందించారని వైసీపీ నేతలు అటువంటి నేతలు సహాయక చర్యల్లో పాల్గొని ప్రజల బాగోగులు చూడకుండా కేవలం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గురించి మాట్లాడటానికే ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఆమె ఎద్దేవా చేశారు. ఆళ్లగడ్డను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అలాగే నియోజకవర్గంలోని గ్రామాలను కూడా అభివృద్ధి చేసేందుకు తాను పరిగెత్తి అధికారులను కూడా పరిగెత్తించి అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె అన్నారు. ఇది చెప్పే ప్రభుత్వం కాదని చేసి చూపే ప్రభుత్వం అని ఇది మంచి ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టీడీపీ నాయకులు భూమా సంతోష్ రెడ్డి, భూమా సందీప్ రెడ్డి, నిమ్మకాయల వెంకటరామి రెడ్డి, సురేంద్ర, బొబ్బోరి క్రిష్ణ, బొబ్బోరి వెంకటస్వామి, ఎల్.వి నాయుడు, రమణయ్య, నారాయణస్వామి, భూమా ప్రభాకర్ రెడ్డి, అమరేశ్వర యాదవ్, తాళ్లూరి రమేష్ నాయుడు, కాశీ విశ్వనాథ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ (ఎ.డి.హెచ్.వొ) గోవింద నాయక్, అగ్రికల్చర్ ఎ.డి.ఎ సుధాకర్ రెడ్డి, తహశీల్దార్ సుభ్రద, ఎంపిడివొ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి సునీత, పంచాయితీ కార్యదర్శి నాగార్జున, వైస్ సర్పంచ్ బాల సుబ్బయ్య, అన్ని శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది ఆయా గ్రామాల సర్పంచ్‌లు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ


ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

# ఈనెల 30 వరకు హజ్‌యాత్ర దరఖాస్తుల గడవు పొడగింపు

- గన్నవరం నుంచి వెళ్లేయాత్రికులకు రూ. లక్ష ప్రభుత్వ ఆర్థిక సాయం
- మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** హజ్ యాత్రికులకు కోసం హజ్ కమిటి ఆఫ్ ఇండియా హజ్ 2025కు ఆన్‌లైన్ ధరఖాస్తు గడువును ఈ నెల 30 వరకు పొడగించినట్లు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదట ఆగస్టు 13న ప్రారంభించి సెప్టెంబర్ 9 వరకు నిర్ణయించిందని, ఈ గడువును 23వరకు పొడగించిందన్నారు. మరియు ఈనెల 30వరకు పొడగించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1937 మంది ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇందులో 1589 ధరఖాస్తులు కరెక్ట్‌గా ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తీసుకున్న చర్యల్లో భాగంగా హజ్ యాత్రికులకు రూ. లక్ష సాయం అందిస్తున్నారన్నారు. విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి హజ్ కు వెళ్ళె రాష్ట్ర ప్రయాణీకులకు ఈ అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. రాష్ట్రంలో రూ.105 కోట్లతో మైనార్టీ యూత్ ఎంఫర్మెంట్ రాష్ట్రంలో మైనార్టీ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ రూ.105 కోట్లతో మూడు సెంటర్స్ ఆఫ్ ఎక్సిలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా మైనార్టీ యువత నైపుణ్యాభివృద్ధి చెంది పెంపొందించుకునేందుకు కార్యాచరణ అమలు చేయబోతున్నట్లు మంత్రి అన్నారు. ఒక్కొక్క కేంద్రానికి రూ.35 కోట్లతో మైనార్టీ జనాభా ఎక్కువ ఉన్న గుంటూరు, నంద్యాల, అనంతపురం జిల్లా కేంద్రాల్లో నెలకొల్పుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఎఐ మరియు డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అధిక డిమాండ్స్ ఉన్న అధునాతన కోర్సులలో యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణతో మైనార్టీలు ఆర్థికంగా ఎదిగేందుకు, స్వయం సమృద్ధితో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, సాఫ్ట్‌వేర్ తదితర రంగాల్లో నిలదొక్కొన్ని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు ద్రోహద పడుతుందన్నారు.


మాట్లాడుతున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

# శ్రీ చౌడేశ్వరీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** నందవరంలో వెలిసిన సాక్షిమాత శ్రీచౌడేశ్వరీదేవి ఆలయం నందు అక్టోబరు 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. 3వ తేదీ గురువారం శైలపుత్రి అలంకారం, 4వ తేదీ శుక్రవారం బ్రహ్మాచారిని, 5వ తేదీ శనివారం చంద్రఘంటా, 6వ తేదీ ఆదివారం ఖూష్మాండ, 7వ తేదీ సోమవారం స్కందమాత, 8వ తేదీ మంగళవారం కాత్యాయని, 9వ తేదీ బుధవారం కాళరాత్రి, 10వ తేదీ గురువారం మహాగౌరి, 11వ తేదీ శుక్రవారం సిద్ధిదాత్రి, 12వ తేదీ శనివారం విజయ చౌడేశ్వరీదేవి అలంకారం నందు తొమ్మిది రోజులపాటు అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజు సాయంత్రం ప్రాకార రథోత్సవం, దుర్గాష్టమి రోజున ఛండీ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వహణ అధికారిని కామేశ్వరమ్మ, మాజీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డీలు తెలిపారు.


శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి ( ఫైల్ ఫోటో)

### అభివృద్ధి, సంక్షేమం

# సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

### – మాజీ టీడీపీ ఇంఛార్జీ, ఎమ్మెల్యే పార్థసారధి


కాలనీలో పర్యటిస్తున్న గుడిసె కృష్ణమ్మ, ఎమ్మెల్యే పార్థసారధి

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ టీడీపీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మండిగిరిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ టీడీపీ ఇంచార్జీ కృష్ణమ్మ, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంక్షోభంలో సంక్షేమ పథకాలను అందించి వంద రోజుల్లోనే పథకాలను సాధించారన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, మెగా డిఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టడం జరిగిందన్నారు. దీపావళి పండుగ సందర్భంగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసిప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విట్టా రమేష్, డిఎల్‌పిఓ నూర్జాహన్, పంచాయతీ సెక్రటరీ శేఖర్, ఏపిఓ కాలిక్, టీడీపీ నాయకులు భూపాల్ చౌదరి, రాష్ట్ర కార్యదర్శి బుద్దారెడ్డి, మాజీ ఎంపిపి మురళీ, మండిగిరి బాబురావు, నాగేంద్ర, మాజీ కౌన్సిలర్ మారుతి, సాదిక్ వలి, రాజు, బిజెపి నాయకులు శ్రీనివాస్ ఆచారి, .జనసేన నాయకులు ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లుగా ఓపెన్ చేస్తాం

- ఘర్షణలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవు
- ఎస్‌డిపిఓ ఇరువర్గాలకు కౌన్సిలింగ్

**కోసిగి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో జరిగిన ఇరువర్గాల ఘర్షణ కేసులో ముద్దాయిలకు యస్‌డిపిఓ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎవరైనా మళ్ళీ ఘర్షణలకు పాల్పడితే ప్రతి ఒక్కరిపై రౌడీషీటర్ ఓపెన్‌చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం ఇరువర్గాలపై కేసు నమోదుచేసి సిఐ, యస్ఐ ఆధ్వర్యంలో యస్‌డిపిఓ అధికారితో ఇరువర్గాలను హాజురు పరిచారు. ఇరువర్గాలకు యస్‌డిపిఓ కౌన్సిలింగ్ ఇచ్చి మళ్ళీ ఘర్షణలకు పాల్పడితే కఠిచనర్యలు తప్పవని హెచ్చరించారు.


కౌన్సిలింగ్ ఇస్తున్న యస్‌డిపిఓ

# టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

### – మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఇది పేదల ప్రభుత్వం అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో పాణ్యం మండలంలోని మద్దూరు, గోనవరం, నెరవాడ, భూపనపాడు గ్రామాల ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు వైసీపీని వీడి బైరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్రం నిధులతో గ్రామాల అభివృద్ధి చేసుకుందామన్నారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని బైరెడ్డి భరోసా ఇచ్చారు. కెడిసిసి మాజీ డైరెక్టర్ వీరేంద్ర సింహారెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం మండలం మద్దూరు గ్రామ సర్పంచ్ గోపవరం ప్రదీప్‌రెడ్డి, భరత్‌కుమార్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధు, శివ, నాగరాజు, తదితరులు భూపనపాడు ఎంపీటీసీ సుధారాణి, మనోహర, తదితరులు, నెరవాడ గ్రామ సర్పంచ్ లింగాల శారదమ్మ, శివారెడ్డి, శేషారెడ్డి, తదితరులు వైసీపీని వీడి బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు వీరికి టీడీపీ కండువాలు వేసి బైరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పుల్లారెడ్డి, పాణ్యం పుల్లారెడ్డి, గోరుకల్లు ఎరుకలయ్య, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చిన్న వెంకటస్వామి, నరహరి విశ్వనాథరెడ్డిలు పాల్గొన్నారు.


బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన దృశ్యం